జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
బుధవారం | 22 | అక్టోబర్ | 2025 ◆ పేజీలు : 5

# తెలంగాణ రైజింగ్ 2047 సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఈనెల 25 తో ముగియనున్న సర్వే



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ – 2047 " సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని, ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో తెలంగాణలోని వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారని అన్నారు.భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో

మిగతా 2 లో...



# పేదల పక్షపాతిగా...
# ప్రజా ప్రభుత్వం పాలన

## కూసుమంచి మండల పర్యటనలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**పాలేరు ఆర్సి, అక్టోబర్ 21, ప్రజాజ్యోతి:** పేదల పక్షపాతిగా ప్రజా ప్రభుత్వం పాలన చేస్తున్నదని తెలంగాణ రెవెన్యూ,గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి కూసుమంచి మండలంలోమంగళవారం పర్యటించి పలు రోడ్డ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ కూసుమంచి మండల పరిధిలోని నేలపట్ల గ్రామంలో ముదిగొండ రోడ్డు నుంచి కొత్త చెరువు వరకు రూ. 2 కోట్ల 75 లక్షలతో బీటి రోడ్డు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. మునిగేపల్లి నుంచి వీరేంద్ర స్వామి దేవస్థానం వయా వెంకటాపురం మీదుగా 8 కిలోమీటర్ల మట్టి రోడ్డు రూ. 3 కోట్లతో మంజూరు చేశామని, త్వరలోనే ఆ పనులకు శంకుస్థాపన చేస్తామని అన్నారు. నేలపట్ల గ్రామంలో రూ. 34 లక్షలతో అంతర్గత సిసి రోడ్లు నిర్మించామని, మరో 15 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. అంగన్వాడి భవనానికి రూ. 5 లక్షలు, త్రాగునీటి మరమ్మతు పనులకు రెండు లక్షల రూపాయలు, ప్రజా ప్రభుత్వంలో గడిచిన 22 నెలల కాలంలో మొత్తంగా రూ. 6 కోట్ల 31 లక్షల రూపాయలు

మిగతా 2 లో...



# భూసేకరణ సమస్యలను పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- నవంబర్ నెలాఖరు లోపు ఎన్.హెచ్.ఏ.ఐ. కు భూ బదలాయింపు పూర్తి చేయాలి
- ఆర్బిట్రేషన్ ద్వారా రైతులకు మెరుగైన పరిహారం దక్కుతుంది
- జాతీయ రహదారి 163జీ పెండింగ్ భూ సేకరణపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక జాతీయ రహదారి 163జి నిర్మాణానికి సంబంధించి భూసేకరణ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ రహదారి 163జీ పెండింగ్ భూ సేకరణ అంశాలపై సంబంధిత

మిగతా 2 లో...

# ఆర్థిక ఇబ్బందులున్నా... హామీల అమలులో రాజీలేదు..

- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి..
- ఖమ్మం రూరల్ మండలంలో 4.23 కోట్లతో రోడ్డు పనులకు శంకుస్థాపన..



**ఖమ్మం రూరల్, ప్రజాజ్యోతి :** రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రంగా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాల అమలుకు సమ ప్రాధాన్యం కల్పిస్తూ పరుగులు పెడుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో పేద ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో తూ.చ. తప్పకుండా

మిగతా 2 లో...

## ధైర్యసాహసాలను ప్రదర్శించి అమరులైన
# పోలీసు త్యాగాలకు నివాళులు

- జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక శాంతి సమాజ స్థాపన కోసం ధైర్యసాహసాలను ప్రదర్శించి అమరులైన పోలీసు త్యాగాలకు నివాళులని పోలీస్ కమిషనర్ సునీల్ దత్,జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సిటీ ఆర్మడ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ పేరడ్ మైదానంలోని అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పరేడ్ నిర్వహించారు. పోలీస్ అమర వీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, జిల్లా అటవీశాఖ అధికారి సిద్దార్థ్ విక్రం సింగ్, పోలీస్ అధికారులు, సిబ్బంది, అమరు వీరుల కుటుంబీకులు పూల మాలలు ఉంచి, శ్రద్ధాంజలి ఘటించారు.తొలుత, అమర వీరుల స్మృత్యర్థం సాయుధ బలగాలు పెరేడ్, గార్డ్ ఆఫ్ హానర్ నిర్వహించారు. అనంతరం పోలీసు ఆయుధాలు కిందకు దింపి వందనం చేసి రెండు నిముషాల పాటు మౌనం పాటించారు. గార్డ్ ఆఫ్ హానర్ పెరేడ్

మిగతా 2 లో...

## తెలంగాణ రైజింగ్ 2047 సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలి

(మొదటి పేజీ తరువాయి... )

ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ 2047 " సిటిజన్ సర్వేను చేపట్టిందని, రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వ తేదీతో ముగుస్తుందని కలెక్టర్ అన్నారు. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున www.telangana.gov.in/telanganarising అనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు,సూచనలను అందించాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులున్నా హామీల అమలులో రాజీలేదు..



(మొదటి పేజీ తరువాయి... )

అమలు చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం ఆయన ఖమ్మం రూరల్ మండలంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కొండాపురం గ్రామంలో రూ. 30 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణానికి మంత్రి శ్రీకారం చుట్టారు. అదేవిధంగా తల్లంపాడు గ్రామంలో అత్యంత కీలకమైన ఖమ్మం–సూర్యాపేట ఆర్ & బి రోడ్డు నుండి లక్ష్మీపురం మీదుగా తల్లంపాడు నుండి తెల్దారుపల్లి వరకు రూ. 3 కోట్ల 58 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. తల్లంపాడులో రూ. 35 లక్షలతో చేపట్టనున్న అంతర్గత రోడ్ల నిర్మాణ పనులను కూడా ఆయన ప్రారంభించారు. ఈ మొత్తం రోడ్డు నిర్మాణాల విలువ 4 కోట్ల 23 లక్షలు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ... తమ ప్రభుత్వం ఇప్పటికే ఆరు గ్యారంటీలలో ప్రధానమైన వాటిని అమలు చేస్తోందని వివరించారు. పేద మహిళల ఇబ్బందులు తొలగించేందుకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అందిస్తున్నామని, ఉగాది నుంచి పేదలకు రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా వారిపై ఆర్థిక భారం తగ్గించామని పేర్కొన్నారు. రైతు సంక్షేమం కోసం మొదటి ఏడాది 25 లక్షల రైతులకు రూ. 21 వేల కోట్ల రూపాయల 2 లక్షల రుణమాఫీ చేశామని, సన్నవడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాకు రూ. 500 బోనస్ అందిస్తున్నామని గుర్తు చేశారు. గత పదేళ్ల పాలకులు పేదలకు ఇళ్లు కట్టించాలనే ఆలోచన చేయలేదని అన్నారు. తమ ప్రభుత్వం మొదటి విడత లోనే 4.5 లక్షల ఇళ్లను మంజూరు చేసిందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, జిల్లా వ్యవసాయ అధికారి జి. పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావుతో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పి.వి.ఎన్ కాలనీ కమ్యూనిటీ హాల్ పనులను పరిశీలించిన ఐఎన్టీయూసీ బృందం



**సత్తుపల్లి, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి)** స్థానిక సత్తుపల్లి పట్టణం పీ.వీ.ఎన్ సింగరేణి కాలనీలో నూతనంగా నిర్మించే కమ్యూనిటీ హాల్ పనులను పరిశీలించిన పనులను కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్, ఐఎన్టీయూసీ బృందం సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్ త్వరగా పూర్తి చేయాలని,అదేవిధంగా కాలనీలో ఇండోర్ స్టేడియం , స్విమ్మింగ్ పూల్,ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ వివిధ మౌలిక సదుపాయాలను కల్పించాలని ఉద్యోగుల సంక్షేమం కోసం యాజమాన్యం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్, సెంట్రల్ కమిటీ నాయకులు మల్లారపు కొమరయ్య, రామారావు(ఫిట్ సెక్రటరీ , జే.వి.ఆర్ ఓసి)బాలాజీ ( ఫిట్ సెక్రటరీ,కిష్టారం ఓసీ ) నాగేశ్వరరావు,(ఫిట్ సెక్రటరీ జే.వి.ఆర్ సి.హెచ్.పి), సత్తార్ ( ఫిట్ సెక్రటరీ , ఏరియా వర్క్ షాప్ ) అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ కోటి, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగేందర్,నాయకులు మురళి,మోసిన్,షత్రక్ బాబు ఇతర ముఖ్య నాయకులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతిగా ప్రజా ప్రభుత్వం పాలన



(మొదటి పేజీ తరువాయి... )

నేలపట్ల గ్రామ అభివృద్ధికి మంజూరు చేయడం జరిగిందని అన్నారు.ధర్మతండ గ్రామంలో రూ. 3 కోట్ల 75 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. లోక్య తండా నుంచి ధర్మతండా వరకు కోటి 26 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన రోడ్డు ప్రస్తుతం టెండర్ దశలో ఉందని, వర్షాకాలం లోపు ఆ రోడ్డు శంకుస్థాపన చేస్తామని, రాబోయే వర్షాకాలంలోపు ఈ రోడ్లు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని అన్నారు. గత 22 నెలల కాలంలో ప్రజల ఆశీర్వాదంతో ధర్మతండా గ్రామానికి రూ. 46 లక్షలతో అంతర్గత సిసి రోడ్లు నిర్మించుకున్నామని అన్నారు. రూ. 20 లక్షలతో గ్రామ పంచాయతీ భవనం నిర్మించామని, మొత్తం ధర్మతండా గ్రామానికి రూ. 5 కోట్ల 95 లక్షల నిధులు అభివృద్ధి కోసం మంజూరు చేయడం జరిగిందని అన్నారు.పేదల ఆశీర్వాదంతో వచ్చిన ప్రజా ప్రభుత్వం పేద కుటుంబాలకు ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్తు, ఉగాది నుంచి రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం, నూతనంగా పేద కుటుంబాలకు రేషన్ కార్డుల జారి, పాత రేషన్ కార్డులలో నూతన సభ్యుల పేర్లు నమోదు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతును రాజు చేయడంలో భాగంగా మొదటి ఏడాదిలో 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల 2 లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని, ప్రస్తుత సీజన్లో కూడా బోనస్ ఇవ్వడానికి క్యాబినెట్ నిర్ణయించిందని, రాబోయే వారం నుంచి పది రోజులలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని తెలిపారు.పేద ప్రజలకు భరోసా, ధైర్యం అందించేలా ఇందిరమ్మ ఇండ్లను ప్రజా ప్రభుత్వం నిర్మిస్తుందని, పేద ప్రజలకు ఇచ్చిన మాట మేరకు మొదటి దఫాలోనే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 3500 చొప్పున రాష్ట్రంలో మొత్తం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేసిందని, మన నేలపట్ల గ్రామంలో మొదటి విడత క్రింద 18 ఇండ్లు మంజూరు చేశామని, పేదలు ఎక్కడా ఇబ్బంది పడకుండా ప్రతి సోమవారం డబ్బులు విడుదల చేస్తున్నామని అన్నారు. పేదల పక్షపాతిగా ఉన్న ప్రజా ప్రభుత్వం ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు వచ్చినా భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## భూసేకరణ సమస్యలను పరిష్కరించాలి



(మొదటి పేజీ తరువాయి... )

అధికారులతో మంగళవారం సమీక్షించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అమరావతి –నాగపూర్ జాతీయ రహదారి 163జీ క్రింద వైరా, బోనకల్, చింతకాని మండలంలో చెల్లింపులకు సంబంధించి ఉన్న పలు సమస్యలకు పరిష్కారం చూపించామని, ఇక్కడ భూ బదలాయింపు జరిగినందున పనులు త్వరగా చేపట్టి పూర్తి చేయాలని అన్నారు.రఘునాధపాలెం మండలం వివి పాలెంలో 2.32 హెక్టార్ల భూ సేకరణ 3డీ గెజిట్ ప్రచురించి నవంబర్ చివరి నాటికి అవార్డు పాస్ చేసి భూ సేకరణ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వివి పాలెం గ్రామంలో 9.98 హెక్టార్లకు సంబంధించి అవార్డు పాస్ చేశామని, వీరికి పరిహారం అందించి నవంబర్ 15 నాటికి ఈ భూమి జాతీయ రహదారి వారికి బదలాయించాలని అన్నారు.భూ సేకరణ చట్టం ప్రకారం ఆర్బిట్రేషన్ పెంచే అవకాశం ఉందని, దీనిపై రైతులకు అవగాహన కల్పించి భూ సేకరణ వేగవంతం చేయాలని అన్నారు.రైతులకు పరిహారం అందించే సమయంలో ఆ ప్రాంతంలో అత్యధికంగా జరిగిన రిజిస్ట్రేషన్ విలువ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.చింతకాని మండలం వందనం గ్రామంలో పెండింగ్ స్ట్రక్చర్ పరిహారం చెల్లింపు వేగవంతం చేయాలని, ఆర్ అండ్ బీ, అటవీ శాఖ, హార్టీకల్చర్ విభాగాలు క్షేత్రస్థాయిలో వెంటనే పర్యటించి చెల్లించాల్సిన పరిహారం సంబంధించి నివేదిక తయారు చేయాలని అన్నారు.ఖమ్మం విజయవాడ సంబంధించి ప్యాకేజీ 2 క్రింద ఎర్రుపాలెం మండలంలోని రెమిడిచెర్ల,ఎర్రుపాలెం, తక్కలపాడు గ్రామాలలో రీ–సర్వే ప్రక్రియ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, దీనిని ఖమ్మం ఆర్డీవో పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.వరంగల్ –ఖమ్మం ప్యాకేజీ 3 కి సంబంధించి ఖమ్మం రూరల్ మండలం తీర్థాల, రేగుల చలక,కామాంచికల్ గ్రామాలకు సంబంధించి బాధితులకు పరిహారం పంపిణీ పూర్తి చేసి సదరు భూమి జాతీయ రహదారుల అథారిటీకి అప్పగించాలని అన్నారు.తీర్థాల, రేగులచలక, కామాంచికల్, మల్లెమడుగు, రఘునాథపాలెం గ్రామాలకు సంబంధించి కోర్టు స్టే జూన్ 10 న ముగిసిన నేపథ్యంలో పరిహారం సంబంధిత కోర్టులలో డిపాజిట్ చేసి భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని, ఈ ప్రక్రియ అక్టోబర్ నెలాఖరు లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఖమ్మం జిల్లా పరిధిలో ఎన్.హెచ్. 365 ఏ, బీ, 563 జి సంబంధించి బ్లాక్ స్పాట్స్ గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. బైపాస్ రోడ్డు మీద వచ్చిన క్రాక్స్, గుంతలు పూడ్చి వేయాలని అన్నారు. బైపాస్ సెక్షన్ లను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించని పక్షంలో వన్ టైం ఇంప్రూవ్ మెంట్ పనులు చేపట్టాలని కలెక్టర్ ఎన్.హెచ్.అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో నేషనల్ హైవే పి.డి. దివ్య, తహసీల్దార్లు, కలెక్టరేట్ భూ సేకరణ విభాగం సెక్షన్ అధికారులు, రెవెన్యూ అధికారులు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ధైర్యసాహసాలను ప్రదర్శించి అమరులైన పోలీసు త్యాగాలకు నివాళులు



(మొదటి పేజీ తరువాయి... )

ఇన్చార్జిగా ఆర్ఐ శ్రీశైలం వ్యవహరించారు.దేశవ్యాప్తంగా ఈ ఏడాది విధినిర్వహణలో అసువులు బాసిన 191 మంది అమర వీరుల పేర్లను అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమారస్వామి చదివి వినిపించారు.పోలీసు అమర వీరులకు నివాళులర్పించేందుకు వచ్చిన వారి కుటుంబీకులు,బంధువులు స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీసు అమరులను స్మరించుకుంటూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు.జిల్లాలో అధికార యంత్రాంగం ఎలాంటి సమస్యలు లేకుండా తమపని తాము ప్రశాంతంగా, సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నరంటే పోలీసుల సహాయ సహకారాల ఫలితంగానే అన్నారు.అదేవిధంగా దీపావళి వెలుగులతో హోలీ రంగులతో ఎన్నో పండుగలను మనం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతామని, కాని పోలీస్ యంత్రాంగం మాత్రమే శాంతి భద్రతలు కాపాడుకుంటూ రోడ్లపై విధులు నిర్వహిస్తారని అన్నారు. ఈ సమాజంలో ఏ సమయంలో ఆపద వచ్చిన గుర్తుకు వచ్చేది పోలీస్ డయల్ 100 నెంబర్ అని,పోలీసుల సమస్య కాకున్నా స్పందించి సంభందిత శాఖను అప్రమత్తం చేస్తూ అండగా ఉంటారని అన్నారు. అలాంటి పోలీసులు తమ ప్రాణాలను పణంగా పెట్టి అమరులైన వారి జీవితాలను ఆదర్శంగా తీసుకొని సమాజసేవలో ముందుండాలన్నారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ.. ప్రజా రక్షణ కోసం అహర్నిశలు తమ ప్రాణాలను లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్న పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేమని, శాంతి భద్రతల కట్టడిలో పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పనిచేస్తుందన్నారు.నిత్యం పోలీసులు చేస్తున్న పోరాటాలు, వీరోచిత సాహస చర్యలను మనం చూస్తున్నామని, వీరందరూ తమ కుటుంబాన్ని, వ్యక్తిగత జీవితాలను త్యాగం చేసి దేశంలోని కోట్లాది మంది ప్రజల కోసం ఉద్యోగ నిర్వహణలో జీవితాలు అంకిత చేశారని అన్నారు.పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా 24వ తేదీన రక్తదానం శిభిరం, అక్టోబర్ 25న సైకిల్ ర్యాలీ,27వ తేదీన పోలీస్ సిబ్బందికి వ్యాసరచన పోటీలు , 28 వ తేదీన విద్యార్థులకు ఆన్ లైన్ వ్యాసరచన పోటీలు మరియు అవగాహన కార్యక్రమాలు, ఆన్ లైన్ ఓపెన్ హౌస్, నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అడిషనల్ డీసీపీ ఆడ్మీన్ రామానుజం అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు,ఏసీపీలు,రమణమూర్తి, సాంబరాజు, సుశీల్ సింగ్,నర్సయ్య, ఆర్ ఐలు కామరాజు,శ్రీశైలం, సురేష్, సాంబశివ రావు, అప్పలనాయుడు, నాగుల్ మీరా,సిఐలు కరుణాకర్,బాలకృష్ణ,మోహన్ బాబు,భానుప్రకాశ్,రాజిరెడ్డి,రామకృష్ణ,చిట్టీబాబు,సత్యనారాయణ ఉస్మాన్ షరీఫ్,స్వామి, పోలీస్ అసోసియేషన్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# భరణిపాడు రహదారికి మోక్షమెన్నడో

- ఇబ్బంది పడుతున్న వాహనదారులు



**వేంసూరు అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి ):**మండలం శివారు గ్రామమైన భరణి పాడు రహదారి గుంతలుతో నిండిఉంది. ఈ గ్రామం తెలంగాణ సరిహద్దు కావటం తో ఆంధ్రప్రదేశ్ ప్రయాణం చెసే వారి సంఖ్య ఎక్కువ నిత్యం వాహనాలు తిరుగుతుంటాయి దీనివల్ల రోడ్డు పూర్తిగా పాడైయిపోయింది. వర్షం వస్తే ఇక అంతే సంగతి రాత్రి ప్రయాణం చేసే వారు చాలా సార్లు పడిపోవడం జరుగుతుంది ఈ రోడ్డు నిర్మాణం కోసం రెండు రాష్టాలు ప్రజలు ఎదురుచూస్తున్నారు చూడాలి ఈ రోడ్డుకు మోక్షం ఎప్పుడో.

# ఎరువుల దుకాణాల అకస్మిక తనిఖీ

- వైరా ఏడిప - టీ. కరుణ శ్రీ.



**కారేపల్లి, అక్టోబర్ 21, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం లో మంగళవారం వైరా ఏడిఏ తుమ్మలపల్లి కరుణశ్రీ ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాకు, సేల్స్ రిజిస్టర్ లను పరిశీలించి, గోడౌన్లలో ఉన్న ఎరువులకు, పిఓఎస్ మిషిన్ల లో ఉన్న స్టాకు ను పరిశీలించారు. ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం గ్రామాలలో తిరుగుతూ ఎరువులను, పురుగుమందులను, విత్తనములను విక్రయించకూడదని అలా ఎవరైనా చేస్తే వారిపై చట్టపరమైన ,కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మారుమూల గ్రామాలలో ఎవరైనా రైతులకు ఎరువులు ,పురుగు మందులు, విత్తనములు విక్రయిస్తున్నట్లయితే వెంటనే సంబంధిత వ్యవసాయ అధికారుల కైన, పోలీసు అధికారులకు అయినా సమాచారం ఇవ్వాలని తెలిపారు. రైతులు వ్యవసాయ శాఖ వారిచే లైసెన్సు పొందిన దుకాణాలలోనే ఎరువులను కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా ఏడీఏ తుమ్మలపల్లి కరుణశ్రీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో. బట్టు అశోక్ కుమార్, ఏఈఓ లు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ రాయబారపు స్వాతి- రమేష్ రాంబాబు లను పరామర్శించిన కందాళ

**పాలేరు ఆర్సి అక్టోబర్ 21 ప్రజా జ్యోతి:**కూసుమంచి మండలం జక్కేపల్లి ఏస్సీ కాలనీ రాయబారపు రమేష్ గారి తల్లి కొండమ్మ గారి అనారోగ్య కారణాలను చనిపోయిన విషయం తెలుసుకుని హైదరాబాద్ నుంచి హుటాహుటిన బయలుదేరి వచ్చిన పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి సతీమణి కందాళ విజయమ్మ రాయబారపు రమేష్ వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల పార్టీ అధ్యక్షు కార్యదర్శులు వేముల వీరయ్య ఆసిఫ్ పాషా,మాజీ డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, సొసైటీ చైర్మన్ చంద్రారెడ్డి, జిల్లా నాయకులు మల్లిడి వెంకన్న,మాజీ ఎంపీటీసీ కందుల వెంకట్ నారాయణ,మాజీ సర్పంచ్ బానోత్ కిషన్,పడిశాల గోపి,సోషల్ మీడియా అధ్యక్షుడు వడ్త్యా బాలకృష్ణ,గ్రామ శాఖ అధ్యక్షులు వడ్త్యా సైదులు దాసరి వెంకన్న,నాయకులు చట్టు కనకానయ్య,తంగేళ్ల లక్ష్మయ్య,కోడిరక్క శివ,అలేటి ప్రసాద్ దార సత్య నారాయణ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ ఇన్సూరెన్స్ 5 లక్షల చెక్కును అందజేసిన మంత్రి పొంగులేటి



**పాలేరు ఆర్సి అక్టోబర్ 21 ప్రజా జ్యోతి:**కూసుమంచి మండలంలోని పెరిక సింగారం గ్రామంలో గత కొన్ని సంవత్సరాల క్రితం దేవల కొండల రావు అను వ్యక్తి విద్యుత్ షాక్ తో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని స్థానిక మాజీ ఎంపీపీ శ్రీ జూకూరి గోపాల్ రావు సంబంధిత విద్యుత్ అధికారుల మంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లి ఇన్సూరెన్స్ ఐదు లక్షల చెక్కును మంజూరు చేయించడం జరిగింది. మరణించిన కొండలరావు భార్య అయిన దేవల దుర్గకు ప్రభుత్వం ద్వారా మంజూరైన విద్యుత్ ఇన్సూరెన్స్ చెక్కును తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా చెక్కును కూసుమంచి క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డి ఈ నాగేశ్వరరావు, ఏడిఏ కోకియా నాయక్, కూసుమంచి మండల మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, మండల నాయకులు చాట్ల పరుశురాం, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కందునూరి ఏడుకొండలు, కందునూరి లక్ష్మీ నారాయణ, ఏర్ల నరేష్, దేవల వెంకట స్వామి, వీరబాబు పాల్గొన్నారు.

# మల్లారం గ్రామ పంచాయితీని సందర్శించిన డిపిఓ ఆర్.ఎస్.పి లత



**తల్లాడ, అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి ):** తల్లాడ మండలంలోని మల్లవరం గ్రామంలో పంచాయితీ రాజ్ విభాగంలో ప్రతి వారం తనిఖీ యాప్ నిర్వహించడంలో భాగంగా మంగళవారం జిల్లా పంచాయతీ అధికారి ఆర్ఎస్పీ లత మల్లారం గ్రామ పంచాయితీ ని తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా గ్రామ పంచాయితీ రికార్డు, నర్సరీ, సెగ్రిగేషన్ షెడ్, వైకుంఠ ధామం లను పరిశీలించారు. అనంతరం కార్యదర్శికి ఇంటి పన్నుల వసూళ్లు గురించి, పారిశుధ్యంపై తగు సూచనలు చేశారు. పంచాయతీలో పనులను సిబ్బందితో వేగవంతంగా చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఎంపిడిఓ సురేష్ బాబు, పంచాయితీ కార్యదర్శి సిద్దిక్ మియ, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రూప్ 1 అభ్యర్థిలను అభినందించిన వివి విద్యాలయం



**సత్తుపల్లి అక్టోబర్21(ప్రజా జ్యోతి):** 2025 గ్రూప్ -1ఫలితాలలో DSP ( డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ )సెలెక్ట్ అయిన గోలి హిమ వర్షిని తండ్రి గోలి శ్రీనివాసరెడ్డి, తాటి ప్రమోద్ సాయి తండ్రి రామచంద్రరావు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఇన్ మెడికల్ అండ్ హెల్త్ సర్వీస్ సెలెక్ట్ అయిన తమ పాఠశాల యొక్క పూర్వ విద్యార్థులను, సత్తుపల్లి వివి విద్యాలయం కరస్పాండెంట్ ఒగ్గు భగవాన్ రెడ్డి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి, వారిని సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి పూర్వ విద్యార్థులు పాఠశాలలో ఉన్న విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడుతూ, మాకు ఈ పాఠశాల విద్యతో పాటు క్రమశిక్షణతో ఉండటం, ఇతరులకు సహాయం చేయటం, భవిష్యత్తు యొక్క కార్యాచరణ, ఇంకా ఎన్నో విషయాలు ఈ పాఠశాల నుంచే మేము నేర్చుకున్నామని, ప్రతి ఒక్కరు కూడా ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు చెప్పే పాఠాలపై దృష్టిఉంచాలని ఫోన్లకు, టీవీలకు దూరంగా ఉండి సమయాన్ని వృథా చేయకుండా, చదువుపై దృష్టి పెట్టి మా కన్నా ఎక్కువ స్థాయిలో ఉండాలని కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యొక్క ప్రధానోపాధ్యాయుడు గోరంట్ల వంశీకృష్ణ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# మిత్రుడి కుటుంబానికి పూర్వ విద్యార్థుల చేయూత

- కుటుంబానికి రూ.50,000 రూపాయల అందజేత
- మిత్ర బృందం సభ్యులను అభినందించిన గ్రామస్తులు



**పాలేరు ఆర్సీ అక్టోబర్21 ప్రజా జ్యోతి:** ఆర్థిక ఇబ్బందులతో ఇటీవల ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన చిన్ననాటి స్నేహితుడి కుటుంబానికి బాల్య మిత్రులు అండగా నిలిచారు. కూసుమంచి మండలం పాలేరు గ్రామానికి చెందిన చందన బోయిన గాంధీ మిషన్ భగీరథ కార్మికుడు పనిచేస్తూ సకాలంలో వేతనాలు అందక ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన విషయం తెలిసిందే గాంధీ కుటుంబాన్ని ఆదుకోవాలని ఉద్దేశంతో పాలేరు క్రాంతి విద్యా మందిర్ పాఠశాలలో 1996 నుండి 2006 వరకు చదువుకున్న బాల్యమిత్రులు ఆదుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు వారంతా కలసి సేకరించిన నగదు రూ. 50,000 వేల రూపాయలను వారి కుటుంబానికి ఆదివారం మిత్ర బృందం సభ్యులు అందజేశారు. ఎంతో సేవా దృక్పథంతో మృతుని కుటుంబాన్ని ఆదుకున్న స్నేహితుల ఔధర్యాన్ని గ్రామస్తులు అభినందించారు. తన భర్త స్నేహితులు అందించిన సహాయం పట్ల భార్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మిత్రబృందం సభ్యులు మాట్లాడుతూ కుటుంబానికి ఎల్లవేళలా సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 23న జాబ్ మేళా నిర్వహణ

- జిల్లా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్
- హైదరాబాద్ జెవిజి మేనేజ్మెంట్ లో 200 ఉద్యోగాలకై జాబ్ మేళా నిర్వహణ

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:**స్థానిక జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం జెవిజి మేనేజ్మెంట్ హైదరాబాద్ ఏరో స్పేస్ కాంపోనెంట్స్ మాన్యుఫాక్చరింగ్, ఎలివేటర్స్ మాన్యు ఫాక్చరింగ్ యూనిట్ లో ఉద్యోగాలు కల్పించుటకు అక్టోబర్ 23న గురువారం ఉదయం 10.00గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కొండపల్లి శ్రీరామ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.హైదరాబాద్ లో పని చేసే విధంగా టెక్నీషియన్స్ ( ఫ్రెషర్ ) పోస్టుకు ఐ.టి.ఐ., ఎలక్ట్రికల్ ఫిట్టర్స్, టర్నర్స్, మెషినిస్టు, వెల్డర్ అర్హత గల 19 నుండి 22 వయస్సుల యువతీ, యువకులు అర్హులని,ఎంపికైన వారికి వేతనం 11 వేల 500 నుండి 13 వేల వరకు ఉంటుందని అన్నారు.ట్రైనీ టెక్నీషియన్స్ ఫ్రెషర్ ఉద్యోగాల ఖాళీలకు 10వ తరగతి, ఇంటర్, ఏదేని డిగ్రీ అర్హత గల 19నుండి 23సంవత్సరాల వయస్సు గల యువతీ, యువకులు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 12 వేల 500 నుండి 14 వేల వరకు వేతనం ఉంటుందని తెలిపారు.మొత్తం దాదాపు 200 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు అర్హత గల యువతీ,యువకులు హాజరు కావాలని, ఇతర వివరాలకు 9010584000 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అక్టోబర్ 28 లోపు ఎక్స్ రే మెషిన్ కోసం టెండర్లు దాఖలు చేయాలి

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** అక్టోబర్ 28 లోపు ఎక్స్ రే మెషిన్ కోసం టెండర్లు దాఖలు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. కళావతి బాయి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎక్స్ రే మిషన్ సరఫరా కోసం షార్ట్ టెండర్ ఆహ్వానిస్తున్నామని ఆసక్తి గలవారు అక్టోబర్ 28 సాయంత్రం 5.00 గంటల లోపు కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో టెండర్లు దాఖలు చేయాలని, తక్కువ ధరకు టెండర్ దాఖలు చేసిన వారికి అక్టోబర్ 29 మధ్యాహ్నం రెండు గంటలకు టెండర్ ఖరారు చేయడం జరుగుతుందని, టెండర్ దాఖలు చేసేవారు 50 వేల రూపాయల డిడి జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి పేరు మీద తీయాలని డిఎంహెచ్ఓ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గుండెపోటుతో భూక్య శంకర్ మృతి

**కారేపల్లి, అక్టోబర్ 21, ప్రజా జ్యోతి :** సింగరేణి మండలం మాణిక్యారం గ్రామపంచాయతీ రూప్లా తండాకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త భూక్యా శంకర్ (64) గుండెపోటుతో సోమవారం రాత్రి మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం శంకర్ సోమవారం ఉదయం ఛాతిలో నొప్పిగా ఉందని తెలపడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన ఖమ్మం ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఖమ్మం ఆసుపత్రిలో పరిశీలించిన వైద్యులు గుండె కవాటాలు మూసుకుపోయాయని తెలిపారు అన్నారు. చికిత్స చేస్తుండగా గుండెపోటు రావడంతో వైద్యులు సిపిఆర్ చేసినా ఫలితం లేకుండా పోయిందని తెలిపారు. మృతునికి భార్యతో పాటు వివాహితులైన ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కాగా పలు పార్టీలకు చెందిన నాయకులు, గ్రామస్తులు శంకర్ పార్థివ దేహాన్ని మంగళవారం సందర్శించి, నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విధేయుడు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డినీ వరించునున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి..?

**మధిర ప్రజా జ్యోతి:** మధిర ప్రాంతం ఎంతో రాజకీయ చైతన్యాన్ని కలిగి రాష్ట్రంలోనే విభిన్న పరిస్థితులు కలిగిన ప్రాంతంగా చరిత్ర ఉంది. ఇంతటి చరిత్ర కలిగిన మధిర నియోజకవర్గానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ద్వారా మరో అరుదైన గౌరవం దక్కబోతుంది.మధిర మండలం మడపల్లి గ్రామానికి చెందిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి భట్టి విక్రమార్క ముఖ్య అనుచరుడిగా విశ్వసనీయతకు నిబద్ధతకు ఆశించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి వరించబోతోంది విషయం తెలిసిన మధిర నియోజకవర్గ ప్రజలు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు. భట్టి విక్రమార్క వెంట గత 20 సంవత్సరాలుగా పార్టీ పిలుపుమేరకు విధేయతతో పనిచేస్తూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీసుకువచ్చేందుకు భట్టి విక్రమార్క రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి ముఖ్య భూమిక పోషించారు.కాంగ్రెస్ పార్టీలో నీతి నిజాయితీగా నిబద్ధతగా పనిచేసిన వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డికి జిల్లా అధ్యక్ష పదవి రాబోతుందన్న విషయాన్ని తెలుసుకున్న నాయకులు కార్యకర్తలు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ రాజకీయాలు మరింత మెరుగా తీర్చిదిద్దేందుకు బట్టి విక్రమార్క వారి ముఖ్య అనుచరులైన వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డికి కట్టబెట్టబోతున్నందుకు ప్రజల్లో హర్షద్వానాలు రేకెత్తుతున్నాయి.



# పాలేరు అభివృద్ధి పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి

- మంత్రి పొంగులేటి
- డిసెంబర్ చివరిలోపు కూసుమంచి జూనియర్ కళాశాల నిర్మాణం పూర్తికి ఆదేశం
- ఖమ్మం జిల్లా ఆసుపత్రికి నెఫ్రాలజీ, యూరాలజీ వైద్యులు అవసరం



**పాలేరు ఆర్సీ అక్టోబర్ 21 ప్రజా జ్యోతి** పాలేరు నియోజకవర్గ పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో వేగం, నాణ్యత ముఖ్యం అని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం కూసుమంచి క్యాంపు కార్యాలయంలో వైద్య, ఆర్&బీ, పంచాయతీ రాజ్, విద్యా శాఖల అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై చర్చించి, దిశానిర్దేశం చేశారు. డిసెంబర్ నాటికి కళాశాల అందుబాటులోకి కూసుమంచి మండలంలో నిర్మాణంలో ఉన్న జూనియర్ కళాశాల భవన పనులను అత్యంత వేగంగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. డిసెంబర్ చివరి వరకు నూతన భవనాన్ని విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టంచేశారు.సూపర్ స్పెషాలిటీ వైద్యుల నియామకంపై దృష్టిఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు. ముఖ్యంగా, నెఫ్రాలజీ (మూత్రపిండాల వైద్యం), యూరాలజీ వంటి కీలక విభాగాలకు సంబంధించి అనుభవం ఉన్న వైద్యులను వెంటనే జిల్లా ఆసుపత్రికి కేటాయించాలని డీఎంఈ (డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్)ను ఆయన చరవాణి ద్వారా సంప్రదించి కోరారు.ఆరోగ్య కేంద్రాల భవనాలపైనా సమీక్షతిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాల పరిధిలో నూతనంగా నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పీహెచ్‌సీ) భవన నిర్మాణ పనుల పురోగతిపై మంత్రి ఆరా తీశారు. తిరుమలాయపాలెంలో రూ. 25 కోట్లతో చేపట్టనున్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి సంబంధించిన టెండర్ ప్రక్రియ పూర్తైందని, పనులను త్వరలో క్షేత్ర స్థాయిలో ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.

### ఆర్&బీ పనులు వేగవంతం

పాలేరు నియోజకవర్గంలో జరుగుతున్న ఆర్&బీ (రోడ్లు, భవనాలు) శాఖ అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని మంత్రి పొంగులేటి సూచించారు. కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, అన్ని పనులూ నాణ్యతతో, సమాంతరంగా జరిగేలా చూడాలన్నారు. ఈ సమీక్షా కార్యక్రమంలో ఆర్&బీ ఎస్ఈ యాకుబ్, పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. కళావతి బాయి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు తదితర అధికారులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం చోరి



**కల్లూరు అక్టోబర్ 21 ప్రజాజ్యోతి:** కల్లూరు మండలం పేరవంచ గ్రామానికి చెందిన కేసర వంశీకృష్ణ రెడ్డి మోటార్ సైకిల్ అపహరణకు గురైనది. దీపావళి పండగ సందర్భంగా సోమవారం రాత్రి సుమారు 8:00 గంటల సమయంలో వంశీకృష్ణారెడ్డి తన మోటార్ సైకిల్ హీరో గ్లామర్ 125 సి సి టీ ఎస్ 04 ఈ టి 5239 నెంబర్ గల మోటార్ సైకిల్ వినాయక ఫైర్ వర్క్స్ షాప్ ముందు పార్క్ చేసి టపాసులు కొనుక్కుని పార్కింగ్ స్థలం కు రాగా హీరో గ్లామర్ 125 సి సి మోటార్ సైకిల్ నెంబర్ టి ఎస్ 04 ఈ టి 52 39 గుర్తుతెలియని దొంగలు అపహరణకు గురైందని గుర్తించి బాధితుడు పోలీసులను ఆశ్రయించగా కల్లూరు ఎస్సై హరిత కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## పట్టణ సుందరీకరణలో మేము సైతం అంటున్నా విద్యానగర్ వాసులు





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక పట్టణ సుందరీకరణలో మేము సైతం అంటూన్న విద్యానగర్ వాసులు,ఒకటో డివిజన్ నాలుగు డివిజన్లో విస్తరించి ఉన్న విద్యానగర్ కాలనీవాసులు, స్పెషల్ శానిటేషన్ ఇంటెన్సివ్ డ్రైవ్ కి సపోర్ట్ చేస్తూ, మంగళవారం కాలనీవాసులు కాలనీ సుందరీకరణలలో భాగంగా సొంత ఖర్చులతో వీధి బోర్డులను ఏర్పరచుకున్నారు. ఓపెన్ ప్లాట్ ఓనర్లతో మీటింగ్ ఏర్పరచుకొని,కాళీ ప్లాట్ లను శుభ్రం చేసుకునే లాగా తీర్మానించుకున్నారు. ఈ ప్రోగ్రాం లో కాలనీ కమిటీ మెంబర్స్ ,కార్పొరేటర్ , డిప్యూటీ కమిషనర్,అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ పాల్గొని అభినందించారు.నగరపాలక సంస్థ తరఫున పరిశుభ్రత,పచ్చదనం,వీధిలైట్లు మరియు రోడ్ల విషయంలో ప్రత్యేక దృష్టి పెడతామని తెలియజేశారు.

## ఫైలేరియా నిర్మూలనే ఇంటింటి సర్వే లక్ష్యం

- మండల వైద్యాధికారి సాయికుమార్



**పాలేరు ఆర్సీ అక్టోబర్ 21 ప్రజా జ్యోతి:** ఫైలేరియా వ్యాధి వ్యాప్తి పూర్తిగా ఆగిపోయిందో లేదో నిర్ధారించేందుకు చేపట్టిన ట్రాన్స్మిషన్ అసెస్ మెంట్ సర్వే (టీఏఎస్ – 1) మంగళవారం కూసుమంచి మండలకేంద్రంలోని మైసమ్మ టెంపుల్ ఏరియాలో నిర్వహించారు. ఈ సర్వే ముఖ్య ఉద్దేశం ఫైలేరియా వ్యాధి వ్యాప్తి నిలిచిపోయిందని శాస్త్రీయంగా నిర్ధారించడం జరిగిందని తద్వారా ఫైలేరియా నిర్మూలనే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న అనేక కార్యక్రమాలు వైద్యారోగ్య శాఖనుంచి అమలు చేస్తున్నామని మండల వైద్యాధికారి సాయికుమార్ అన్నారు. కూసుమంచి మండలకేంద్రంలో నిర్వహించిన సర్వే కార్యక్రమానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్వో) పరిశీలకురాలు హారిక హాజరైనట్లు వైద్యాధికారి తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ఫైలేరియా అనేది దోమల ద్వారా వ్యాపించే వ్యాధి. ఇది సాధారణంగా రాత్రి సమయాల్లో కుట్టే క్యూలెక్స్ దోమల ద్వారా వ్యాపిస్తుందని తెలిపారు. దీని కారణంగా మన శరీరంలోని లింప్ నాళాలు దెబ్బతిని, కాళ్లు లేదా చేతులు వాపు రావడం, "ఎలిఫెంటియాసిస్" అని పిలవబడే తీవ్ర స్థితి ఏర్పడుతుందన్నారు. ఈ వ్యాధిని దేశవ్యాప్తంగా నిర్మూలించేందుకు కేంద్ర ప్రభుత్వం "ఫైలేరియా నిర్మూలన జాతీయ కార్యక్రమం"ను అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, ఫైలేరియా వ్యాప్తి పూర్తిగా ఆగిపోయిందో లేదో నిర్ధారించడానికి ట్రాన్స్మిషన్ అసెస్ మెంట్ సర్వే ను కూసుమంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సిబ్బంది నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సర్వే 20 సంవత్సరాలు పైబడిన వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని, తమ సిబ్బంది ఇంటింటికీ తిరిగి మొత్తం 58 ఇళ్లను నమూనా ప్రకారం పరిశీలించినట్లు తెలిపారు. ప్రాథమిక స్క్రీనింగ్ లో పాజిటివ్ గా తేలిన వ్యక్తుల నుండి రాత్రివేళ రక్త నమూనాలు సేకరించి, మైక్రోఫైలేరియా లార్వా ఉందో..? లేదో..? పరీక్షిస్తారని తెలిపారు. పాజిటివ్ గా తేలిన వారు తగిన చికిత్స, ఫాలో–అప్ అందుకుంటారని వైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సాయికుమార్, డబ్ల్యూహెచ్వో పరిశీలకురాలు హారిక, సూపర్ వైజర్లు కొండలరావు, కిరణ్ కుమారు, ల్యాబ్ టెక్నీషియన్ ఎస్కే ఫర్హత్ నాజ్, హెల్త్ అసిస్టెంట్ జీ రవిబాబు, ఏఎన్ఎం జీ ధనలక్ష్మి , ఆశాలు ఎన్ రజినీ కుమారి, కే మరియమ్మ, ఎన్ విజయకుమారి, కే రమాదేవి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి రైతులను ఆదుకోవాలి

- ఎకరాకు రూ.25 వేల నష్టపరిహారం ఇవ్వాలి
- సీపీఎం,ఏఐకేఎస్ డిమాండ్



ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్,ఏఐకేఎస్ పాలేరు డివిజన్ నాయకులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని ఎం.వెంకటాయపాలెం గ్రామంలో వర్షాలకు దెబ్బతిన్న పత్తి పంటలను మంగళవారం రైతు సంఘం ఆధ్వర్యంలో పరిశీలించారు.ఈ సందర్భంగా రమేష్మాట్లాడుతూ...రైతులు దిగుబడి రాక ఇబ్బందులు పడుతుంటే ప్రకృతి రైతుపై కక్ష కట్టినట్లు పంట చేతికొచ్చే దశలో అధిక వర్షాలు పడటంతో పంట మొత్తం దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తంచేశారు.ఎకరాకు 50 వేల రూపాయలు పెట్టుబడి పెడితే కనీసం 20 వేల రూపాయల పంట కూడా చేతికి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఎంవీ పాలెం గ్రామానికి చెందిన వేమన వెంకట్రాములు 16 ఎకరాలను కౌలుకు తీసుకుని పత్తి సాగు చేస్తున్నాని ఎకరాకు రెండు క్వింటాల పంట మాత్రమే పండిందని,క్వింటా పత్తి ప్రభుత్వం రూ.7500 కు కొంటున్నారని,తేమ ఉందని రూ.3500 కే అడుగుతున్నారని ఎకరాకు 50 వేల చొప్పున,ఎనిమిది లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టానని బృందానికి తీవ్ర ఆవేదనతో తెలిపారు.రైతు సంఘం డివిజన్ నాయకులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకం రైతులను దోపిడీ చేసే పథకం గా మారిందని విమర్శించారు.బీమా పథకం నుండి ప్రభుత్వం తప్పుకొవడంతో ,ప్రైవేటు కంపెనీల చేతుల్లోకి వెళ్లడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు.ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఉరడీ సుదర్శన్ రెడ్డి,చావా నాగేశ్వరరావు,మద్ది వెంకట రెడ్డి,ఆయా సంఘాల నాయకులు నంద్ర ప్రసాద్,వడ్లమూడి నాగేశ్వరరావు,పాపిట్ల సత్యనారాయణ,ఏపూరి వర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన పత్తి రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

- మధిర డివిజన్ సెక్రెటరీ మడుపల్లి గోపాలరావు



ఎర్రుపాలెం ప్రజా జ్యోతి:ఎర్రుపాలెం మండలం మామునూరు,భీమవరం లో సీపీయం నాయకులు పర్యటించి రైతుల కష్టనష్టాలను అడిగి తెలుసుకున్నారు.అకాల వర్షాలకు పత్తి రైతులు బతుకులు అగమ్య గోచరంగా ఉన్నాయి అని పత్తి రైతులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అందుకొని ఎటువంటి ఆంక్షలు లేకుండా క్వింటా కి మద్దతు ధరతో సిసిఐ ద్వారా పత్తిని కొనుగోలు చేయాలి అని సిపియం మధిర డివిజన్ సెక్రటరీ మడుపల్లి గోపాలరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపియం జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య మాట్లాడుతూ ఎర్రుపాలెం మండల లో వరి పంట పదివేల ఎకరాలు పైన రైతులు సాగు చేస్తున్నారు.ఒక ఎకరానికి 40 బస్తాలు దిగుబడి రావాల్సిన వరి పంట అకాల వర్షం, అతివృష్టి తో వరి కి చీడపీడలు తో ఎండు తెగులు వ్యాధి సోకి. వరి పంట మొత్తం దెబ్బతిని 15నుంచి 20. బస్తాల మధ్య దిగుబడి వచ్చే అవకాశాలు మాత్రమే ఉన్నది కాబట్టి.స్థానికం గా ఉన్న డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తక్షణమే స్పందించి రైతులకు న్యాయం చేయాలి అని కోరారు.రైతుల ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధి తో రైతులను అదుకోకా పోతే సీపియం ఆధ్వర్యం లో ధర్నాలు ,పోరాటాలు నిర్వహిస్తాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నా యకులు మద్దాల ప్రభాకర్ అనుమోలు వెంకటేశ్వర రావు తలపు రెడ్డి వెంకటరెడ్డి నల్లమోతు హనుమంతు రావు గొల్లపూడి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గపాడు గ్రామ ప్రజల సమస్యలు తీరుస్తా డాక్టర్ దయానంద్





సత్తుపల్లి అక్టోబర్21(ప్రజా జ్యోతి ) మండల పరిధిలోని బుగ్గపాడు గ్రామ పంచాయతీ లో గల గాంధీ నగర్,నేపాల్ కాలనీ, బుగ్గపాడు గ్రామస్తుల సమస్యలు ఉన్నాయని స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ దృష్టికి వారు తీసుకురాగా, రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మంగళవారం బుగ్గపాడు గ్రామపంచాయతీలో అధికారులు తాసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు, రెవిన్యూ సిబ్బందితో కలిసి అక్కడ సమస్యలను పరిశీలించారు.గాంధీ నగర్ లో ఎన్నో సంవత్సరాల క్రితం కాలనీ కట్టిస్తే శిథిలావస్థకు చేరిందని వారికి ఈసారి కాలనీ మొదట ప్రయారిటీ ఇచ్చి వారందరికీ నూతన గృహాలు మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని, బుగ్గపాడు లో పోడు భూమి సమస్య ఉంది అని రాగా, తాసిల్దార్ తో పరిశీలించి త్వరలో సర్వే చూపిస్తానని అన్నారు. అంగన్వాడి భవనము పట్టా భూమిలో నిర్మించారని పట్టాదారుడు ఫిర్యాదు చేయగా దానిని పరిశీలించి త్వరలో పరిష్కారం చూపుతానాన్ని వారికి హామీ ఇచ్చారు. ఇంటి స్థలాలు కొరత ఉందని విన్నవించగా సర్వేయర్ తో పరిశీలించి భవిష్యత్తులో వారికి కూడా ఇళ్ల స్థలాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. క్రీడా ప్రాంగణం ఉపయోగం లేకుండా ఉండటంతో దానిని ఉపయోగపడేందుకు క్రమబద్ధీకరిస్తామని తెలియజేశారు. అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలు ఎన్నుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం వలన అభివృద్ధి జరుగుతుందని, సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అందరి అండ దండలతో బుగ్గపాడు గ్రామాన్ని అభివృద్ధి పదంలో నిలుపుతానని అందరికీ హామీ ఇచ్చారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, కృష్ణ, లక్ష్మి కాంగ్రెస్ నాయకుడు అభిమానులు ఉన్నారు.

## ప్రజల రక్షణ కోసం కర్తవ్యధిక్షలో ప్రాణ త్యాగాలు చేసిన పోలీస్ యోధుల సేవలు స్ఫూర్తిదాయకం

- ఎర్రుపాలెం ఎస్సై రమేష్ కుమార్




ఎర్రుపాలెం ప్రజా జ్యోతి: సమాజంలో శాంతి భద్రతలను కాపాడుతూ ప్రతి నిత్యం ప్రజల రక్షణ కోసం కర్తవ్యదీక్షలో ప్రాణ త్యాగాలు చేసిన పోలీస్ యోధుల సేవలు ఎంతో స్ఫూర్తి దాయకమని వారి త్యాగాలను ఎప్పటికీ మరిచిపోలేమని ఎర్రుపాలెం ఎస్సై రమేష్ కుమార్ పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పేర్కొన్నారు.ప్రజాస్వామ్య రక్షణే పరమావధిగా సమాజ శ్రేయసే ఊపిరిగా ప్రజల రక్షణ కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టిన పోలీస్ అమరవీరుల త్యాగాలను వెలకట్టలేమని పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా వారి సేవలను ఆయన కొనియాడారు.

## 15వ బెటాలియన్ లో పోలీసు అమర వీరుల దినోత్సవము



సత్తుపల్లి అక్టోబర్21(ప్రజా జ్యోతి ): మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల 15వ ప్రత్యేక పోలీసు బెటాలియన్ నందు పోలీసు అమర వీరుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం మంగళవారం నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి బెటాలియన్ కమాండెంట్ పెదబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీధి నిర్వహణలో అశువులు బాసిన వారికి పులమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరము స్మృతి పరేడ్ ద్వారా పోలీసు అమర వీరులకు గౌరవ వంధనాన్ని సమర్పించారు. కమాండెంట్ మాట్లాడుతూ దేశంలోని వివిధ విభాగాలలో విధులు నిర్వహిస్తు దేశంకోసం, సమాజంకోసం అమరులైన వారి స్మరిస్తూ వారి జ్ఞాపికంగా అక్టోబర్-21 నాడు వారికి శ్రద్ధాంజలి ఘటించడం గౌరవ కార్యక్రమము అని వివరించారు. అదేవిదంగా సంఘ విద్రోహులను ఎదుర్కొనేందుకు వారి నుండి సమాజాన్ని కాపాడేందుకు పోలీసులు ఎప్పుడు సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి అంజయ్య,ఆఫీసర్స్, కానిస్టేబుల్ ఆఫీసర్స్, హోం గార్డ్స్ పాల్గొని నివాళులు అర్పించినారు.

## సింగరేణి కాలనీలో పోచమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు

- ముఖ్య అతిథిగా పాల్గొన్న జి.ఎం షాలెం రాజు.



సత్తుపల్లి అక్టోబర్21(ప్రజా జ్యోతి ):స్థానిక సత్తుపల్లి పట్టణం పి.వి.ఎన్ సింగరేణి కాలనీలో పోచమ్మ తల్లి దేవాలయం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు జి.ఏం మాట్లాడుతూ మతసామరాస్యానికి ప్రతీక గా సింగరేణి కుటుంబ సభ్యులు అన్ని కార్యక్రమాల్లో పాలుపంచుకుంటారని ఆనందాన్ని వ్యక్తపరుస్తూ, కాలనీలో ఒక పండుగ వాతావరణం నెలకొందని, కాలనీ కుటుంబ సభ్యులను అభినందించారు. అనంతరం కాలనీ కుటుంబ సభ్యులు జిఎం శాలెం రాజు ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్లు ప్రహల్లాద్, నరసింహారావు,ప్రాజెక్ట్ ఇంజనీర్ శ్రీనివాసరావు, జే.వి.ఆర్ సి.హెచ్.పి డీ.జీ.ఎం సోమశేఖర్, మేనేజర్లు రాజేశ్వరరావు, రామకృష్ణ,కళ్యాణ్ రామ్, సివిల్ ఇంజనీర్ రవి కుమార్ ఇతర ముఖ్య అధికారులు, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్,సత్తుపల్లి ఏ.ఐ.టి.యు.సి బ్రాంచ్ సెక్రెటరీ సముద్రాల సుధాకర్, ఐఎన్టీయూసీ బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్,ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ సూర్య ప్రకాష్,ఐఎన్టియుసి ఫిట్ సెక్రటరీలు రామారావు, నాగేశ్వరరావు,బాలాజీ, ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ నరసింహారావు ఇతర ముఖ్య నాయకులు, ఉద్యోగులు,కాలనీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా రాయితీపై వ్యవసాయ పనిముట్లు కొరకు దరఖాస్తు ఫారాల సేకరణ

వేంసూరు అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి ):మండలంలోని రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద వేంసూరు మండలంకు గాను చేతి పంపులు, బ్యాటరీ మ్యానువల్ పంపులు,పవర్ స్ప్రేయర్స్, తైవాన్ పంపులు,పవర్ టిల్లర్, బ్రష్ కట్టర్, పవర్ వీడర్, మొక్కజొన్న షెల్లర్లు, గడ్డి కట్టలుకట్టె యంత్రం (Straw baler) రాయితీ మీద కేటాయించడం జరిగుతుంది దీనికి గాను ఈనెల 24వ తేదీ వరకు అప్లికేషన్లు స్వీకరించడం జరుగుతుంది.వేంసూరు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అప్లికేషన్లు తీసుకోబడును. చిన్న, సన్నకారు ఎస్సీ, ఎస్టీ మరియు మహిళ రైతులకు 50% సబ్సిడీ, పెద్దరైతులకు (5ఎకరాలు పైన ఉన్నరైతులు ) 40% సబ్సిడీ మీద ఇవ్వబడును. దీనికి కావాల్సిన పత్రాలుదరఖాస్తు ఫారంఆధార్ కార్డు ప్రతి పట్టాదారు పాస్ బుక్కు ప్రతిరైతు యొక్క ఫోటోలుతీసులోని మీ దగ్గరలోని AEO లను కాని AOను కాని సంప్రదించగలరనిపి. రామమోహన్ అగ్రికల్చర్ ఆఫీసర్ తెలిపారు.